క్లుప్తంగా

బాలికలపై పెరిగిన అత్యాచారాలు



సదస్సులో మాట్లాడుతున్న రత్నప్రసాద్

ఏలూరు (టూటౌన్): నేడు బాలికలపైన అత్యాచారాలు పెరిగిపోయాయని, బాలికలు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. స్థానిక జీవీఆర్ నగర్‌లోని బీసీ బాలికల వసతి గృహాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఇక్కడ అందుతోన్న వసతులు, రక్షణ చర్యలపై ఆరా తీశారు. బాలికలతో మాట్లాడారు. ఆకతాయిల నుంచి సమస్యలు ఎదురైనప్పుడు ఉపాధ్యాయులకు తెలియజేయాలని లేదా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100కు కాల్ చేయవచ్చని అన్నారు. అత్యాచార నిరోధక చట్టంపై అవగాహన కలిగించారు. న్యాయవాది రత్నరాజు, అసిస్టెంట్ బీసీవెల్ఫేర్ ఆఫీసర్ టి.వెంకటేశ్వర్లు, వార్డెన్ ఝాన్సీరాణి పాల్గొన్నారు.

ఆ విద్యా సంస్థలపై చర్యలకు డిమాండ్



ఫిర్యాదు చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఈ నెల 17 నుంచి అన్ని పాఠశాలలూ ఒంటిపూట బడులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా జిల్లాలోని పలు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఆ ఆదేశాలను పట్టించుకోకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు తరగతులు నిర్వహిస్తున్నాయని పీడీఎస్‌యూ నాయకులు డీఈఓ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు గురువారం డీఈఓకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి ఉదయం 8 నుంచి రాత్రి 7 గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కాకి నాని, నగర అధ్యక్షుడు వై.యశ్వంత్ తదితరులున్నారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

దెందులూరు: రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం ఏపీ రాష్ట్ర రాష్ట్ర కమిటీ సభ్యులు కాకర్ల శ్రీను డిమాండ్ చేశారు. గురువారం దెందులూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపీ ఆర్టీసీ రీజియన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడును కలిసి బోర్డు పునరుద్ధరణ విషయంపై చర్చించారు.

వంతెనలను మింగేస్తున్న హోర్డింగ్‌లు

- వంతెనలకు ఇరువైపులా ప్రకటనల బోర్డులు
- కనిపించని ఎదురెదురు వాహనాలు
- తరచూ ప్రమాదాలు
- వాహనచోదకుల్లో భయాందోళనలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరంలోని ప్రజల సౌకర్యార్థం ఒన్‌టౌన్, టూ టౌన్ ప్రాంతాలను కృష్ణా కాలువపై పలు చోట్ల వంతెనలు నిర్మించారు. వీటిపై నిత్యం వేలాది ద్విచక్ర వాహనాలు, కార్లు రాకపోకలు సాగించడంతో విపరీతమైన రద్దీ ఉంటుంది. ఈ వంతెనల వద్ద ఉన్న హోర్డింగ్‌ల కారణంగా ఎదురెదురుగా వచ్చే వాహనకాలు కనిపించకపోవడంతో తరచూ ప్రమాదాల సంభవిస్తున్నాయి. దీంతో రాకపోకలకు ప్రయాణికులు హడలిపోతున్నారు.

వంతెనలు ఇలా..

కృష్ణా కాలువకు రెండు వైపుల ప్రాంతాలను అనుసంధానిస్తూ మినీ బైపాస్ రోడ్డులో గ్రీన్ సిటీ వద్ద, ఎన్‌టీఆర్ కాలనీ వద్ద, గులాబి తోట ప్రాంతంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించారు. జూట్‌మిల్లు, వసంత మహల్, ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్ (కర్రల వంతెన), పాత బస్టాండు వంతెనలు, ఆ తరువాత మరో రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, పెద్ద రైల్వే స్టేషన్ వద్ద మరో వంతెన నిర్మించారు.

హోర్డింగులతో వెతలు

ఎన్‌టీఆర్ కాలనీ, జూట్‌మిల్లు, వసంతమహల్, ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్ (కర్రల వంతెన), పాత బస్టాండు ప్రాంతాల్లోని వంతెనలపై ప్రజలు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. ఈ వంతెనలకు ఇరువైపులా వ్యాపార ప్రకటనలు, రాజకీయ నాయకులకు శుభాకాంక్షల తెలిపే పెద్దపెద్ద హోర్డింగులు ఏర్పాటుచేశారు. వీటి వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక కొన్నిసార్లు ఢీకొని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కొందరు వాహన చోదకులు అపసవ్య దిశలో వస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇవన్నీ చిన్నచిన్న ఘటనలే కావడంతో పెద్దగా ఫిర్యాదులు రావడం లేదు. ఈ హోర్డింగ్‌లను తొలగించడం లేదా అపసవ్య దిశలో వాహనాలు రాకపోకలను అరికట్టి ప్రమాదాలను నివారించాలని పలువురు నగరవాసులు కోరుతున్నారు.



జూట్ మిల్లు వంతెన ప్రాంతంలో ఉన్న హోర్డింగ్



కర్రల వంతెన వద్ద రెండువైపులా దర్శనమిస్తున్న హోర్డింగులు



పాత బస్టాండు వంతెన వద్ద ఉన్న భారీ హోర్డింగ్

హోర్డింగ్‌లను తొలగించాలి



నగరంలోని వంతెనలకు ఇరువైపులా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకుండా ఉన్న హోర్డింగులను వెంటనే తొలగించాలి. పగటి పూట ఒకలా, రాత్రిపూట చీకటిలో మరోలా ప్రమాదాలు సాధారణమైపోయాయి. ప్రమాదాలు నివారించేందుకు హోర్డింగులు తొలగించడం తప్పనిసరని అధికారులు గుర్తించాలి. మరణాలు సంభవించకముందే స్పందించాలి.

– జి.అర్జున కుమార్, స్థానికుడు

అధికారులు స్పందించాలి



గతంలో వసంత మహల్ వంతెన వద్ద అపసవ్య దిశగా వాహన చోదకులు రాకుండా నివారించేందుకు ట్రాఫిక్ పోలీసు లేదా హోమ్ గార్డులనో పెట్టేవారు. ప్రస్తుతం అటువంటి చర్యల్లేవు. దీంతో అపసవ్య మార్గంలో వచ్చే వాహనాల సంఖ్య పెరిగి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. మరణాలు సంభవించే పరిస్థితి రాకముందే అధికారులు స్పందించాలి.

– తోట సత్యనారాయణ, స్థానికుడు

ఆటోలపై కేసులు



ఆటో లౌడ్ స్పీకర్లను తొలగిస్తున్న అధికారులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరంలో ఆటో, ఇతర వాహనాలను తనిఖీ చేశామని ఉప రవాణా కమిషనర్ షేక్ కరీమ్ తెలిపారు. వాహన తనిఖీ అధికారి ఎస్‌బీ శేఖర్ గురువారం నగరంలో 60కి పైగా ఆటోల్లోని లౌడ్ స్పీకర్లను, వాహనాలకు అదనపు ఎల్ఈడీ లైట్లను తొలగించారని, 10 ఆటోపై కేసులు నమోదు చేశారని వివరించారు. ఎల్ఈడీ లైట్ల వల్ల ఎదురుగా వచ్చే వాహనచోదకులకు ఇబ్బంది కలుగుతుందని, ఆటోల్లోని లౌడ్ స్పీకర్ల నుంచి వెలువడే అధిక ధ్వని ప్రయాణికులు అసౌకర్యానికి గురిచేస్తుందని డీటీసీ తెలిపారు. రహదారి భద్రతా నియమాలను ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

బెయిలీ వంతెనపై యథేచ్ఛగా భారీ వాహనాల రాకపోకలు

భీమడోలు: గోదావరి కాల్వపై గుండుగొలను వద్ద నిర్మించిన బెయిలీ వంతెనపై భారీ వాహనాలు యథేచ్ఛగా రాకపోకలు సాగిస్తున్నాయి. వంతెన అడుగుభాగాన ఉన్న ఐరన్ ప్లేట్ల నట్లు ఊడడంతో వాహనం వెళ్లితే పెద్ద శబ్దాలు వస్తున్నాయి. బ్రిటిష్ కాలం నాటి వంతెన కూలడంతో కొత్త వంతెన నిర్మాణం చేపట్టారు. దీనికి అడుగడుగునా ఆటంకాలు ఏర్పడడంతో వంతెన నిర్మాణంలో తీవ్ర జాప్యం ఏర్పడింది. కేంద్ర జల రవణాశాఖ వంతెన శ్లాబు పనులు నిలిపి వేతకు ఆదేశించింది. పనులు ఎక్కడక్కడే నిలిచి పోయాయి. అనుమతులు వస్తే తప్ప వంతెన పనులు ముందుకు సాగుతాయి. దీంతో ప్రత్యామ్నాయంగా తాత్కాలింగా కాల్వపై బెయిలీ వంతెన నిర్మించారు. దీనిపై భారీ వాహనాల రాకపోకలకు అనుమతి లేదు. అయితే కొత్త వంతెన నిర్మాణం తుది దశకు రావడంతో బెయిలీ వంతెనపై భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నా అధికారులు పట్టించుకోలేదు. వంతెన ఐరన్ ప్లేట్లు బలహీన పడి నట్లు ఊడి చిన్న వాహనం వెళ్లినా శబ్దాలు వస్తున్నాయి. వంతెపై పలు చోట్ల రంధ్రాలు ఏర్పడ్డాయి. దీనిపై రాత్రి వేళల్లో ప్రయాణం భయానకంగా మారింది. వంతెనపై సామర్థ్యానికి మించి భారీ వాహనాలు వెళ్తున్నా పంటచుకోకపోవడంతో ఏ క్షణంలో కూలుతుందోనన్న భయం ప్రజలను వెంటాడుతోంది. దీనిపై ఇటీవల ఏఎంసీ మాజీ చైర్మన్ వగ్వాల భాస్కర్ సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులకు తక్షణమే మరమ్మత్తులు చేయాలని ఫిర్యాదు చేశారు. మాజీ ఎంపీపీ శిరిబత్తిన కొండబాబు ఈ సమస్యను ప్రజాప్రతినిధుల, అధికారులకు దృష్టికి తీసుకుని వెళ్లారు. దీనితో వంతెనపై భారీ వాహనాలు వెళ్లకుండా మధ్యలో అడ్డుగా రాడ్స్‌ను ఏర్పాటు చేస్తామని ఆర్అండ్‌బీ ఏఈ జె.భాస్కరరావు తెలిపారు.



బెయిలీ వంతెనపై రాకపోకలు సాగిస్తున్న లారీ

నిత్యావసరాల పంపిణీ

దెందులూరు: వేగవరంలోని క్యాన్సర్ బాధితురాలు దేవమణికి స్వచ్ఛంద సేవా సంస్థ చేయూత గురువారం రూ.12 వేలు విలువ చేసే నిత్యావసర వస్తువులను అందజేసింది. సంస్థ సభ్యులు మేకా లక్ష్మణరావు, పరసా నాగార్జున, మరీదు లక్ష్మణరావు, వేమూరి రాజేంద్ర, సాయి శ్రీనివాస్, అనసూయ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దోమల నివారణపై ర్యాలీలు



చిన్న వెల్లమిల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఉంగుటూరు: దోమలు వృద్ధిచెందే ప్రదేశాలను గుర్తించి, వాటిని నాశనం చేయాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవీ లక్ష్మణరావు అన్నారు. గురువారం చేబ్రోలు పీహెచ్‌సీ పరిధిలోని చింతాయిగూడెం, చన్ని వెల్లమిల్లి గ్రామాల్లో ప్రజలకు దోమలు నివారణపై అవగాహన కల్పించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, దోమగా మారక ముందే లార్వాదశలోనే నిల్వ నీరు తొట్టె ఖాళీచేయాలని, మురుగు గుంల్లో నీరు పారదోలాలని సూచించారు. టెంకాయ పీచుతో తొట్టెలు శుభ్రంచేయాలన్నారు. ఇళ్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పి.సంధ్య, అంగన్‌వాడీడీ శ్రీలక్ష్మి, ఆశలు కుమారి, రాధ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



దేవస్థానం క్యాంటీన్ వద్ద చెట్టు నీడలో సేదతీరుతున్న భక్తులు



గుండుకు చందన లేపంతో చిన్నారితో భక్తుడు

శ్రీవారి భక్తులకు ఎండ సెగ



దర్శనం క్యూలైన్ల వద్ద ఏర్పాటు చేసిన కూలర్లు



శ్రీవారి దర్శనానంతరం తడి మ్యాట్లపై నడుచుకుంటూ బయటకు వెళుతున్న భక్తులు

ద్వారకాతిరుమల: భానుడి భగభగలతో శ్రీవారి భక్తులు అల్లాడుతున్నారు. రోజురోజుకు ఎండలు, ఉక్కబోత తీవ్రం అవుతుండటంతో ద్వారకాతిరుమల క్షేత్రానికి వస్తున్న భక్తులు భీతిల్లుతున్నారు. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు పరుగులు తీస్తున్నారు. తలపై టవళ్లు, కర్చీఫ్‌లు కప్పుకోవడం, టోపీలు పెట్టుకోవడం వంటివి చేస్తున్నారు. మరి కొందరు గొడుగులను వినియోగిస్తున్నారు. చెట్టు నీడ కనిపిస్తే చాలు.. దాని కిందకు చేరి సేద తీరుతున్నారు. ఇదిలా ఉంటే ఎండ వేడిమి నుంచి భక్తులకు ఉపశమనం కల్పించేందుకు దేవస్థానం అధికారులు ఇప్పటికే పలు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా క్యూలైన్ల వద్ద కూలర్లను, తాగు నీటిని ఏర్పాటు చేశారు. అలాగే తూర్పు రాజగోపుర ప్రాంతం నుంచి ప్రసాదం కౌంటర్ల వరకు పీచు మ్యాట్లను ఏర్పాటు చేసి, నిరంతరంగా వాటిని తడుపుతున్నారు. అలాగే ఆలయ ప్రధాన రాజగోపుర మెట్ల మార్గంలో నీరు పారేలా ఏర్పాటు చేశారు. వీటి వల్ల భక్తుల పాదాలకు రక్షణ కలుగుతోంది. ఈ చర్యలతో భక్తులు కాస్త ఉపశమనం పొందుతున్నారు.



తడి మ్యాట్‌పై నడుచుకుంటూ శ్రీవారి ప్రసాదాలకు వెళుతున్న భక్తులు

వైఎస్సార్ పేరు తొలగింపు దారుణం

దెందులూరు: విశాఖపట్నంలో క్రికెట్ స్టేడియంకు ఉన్న వైఎస్సార్ పేరు తొలగించడం దారుణమని వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా కార్యదర్శి డీబీఆర్‌కే చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పోతునూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టడం ఆయనపై ఉన్న గౌరవానికి నిదర్శనం అన్నారు. ఎన్టీఆర్‌ను టీడీపీ పభుత్వం, చంద్రబాబు గౌరవించి ఉంటే ఆయన జన్మించిన కృష్ణా జిల్లాకు ఆయన పేరు పెట్టే వారిని, భారతరత్న పురస్కారానికి సిఫార్సు చేసే వారిని వివరించారు. కక్షపూరిత ధోరణిలో విశాఖపట్నంలో క్రికెట్ స్టేడియానికి ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును తొలగించడం దారుణమని తెలిపారు. చరిత్ర ఉన్నంతకాలం ఆరోగ్యశ్రీ అంటే వైఎస్సార్ అంటే ఆరోగ్య శ్రీ అనేలా కీర్తిని వైఎస్సార్ సంపాదించుకున్నారని గుర్తుచేశారు. మహానేత విగ్రహాలు, ఆయన పేరును చూస్తే కూటమి ప్రభుత్వ పెద్దలకు వణుకు పుడుతోందని అన్నారు.

ఎస్సీ వర్గీకరణ చర్చపై నిరసన

గణపవరం: అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా చర్చ నిర్వహించి, మాలలకు తీరని అన్యాయం చేస్తున్న ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ మాలమహానాడు నాయకులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. పిప్పరలో మాలమహానాడు జాతీయాధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు ఆధ్వర్యంలో మాలమహానాడు నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంగరాజు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం నియమించిన రాజీవ్ రంజన్ కమిషన్ నివేదిక తప్పులతడకని, దానిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు ముందు కులగణన చేయాలని, 2011లో జరిగిన కులగణన చెల్లదని వివరించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

గణపవరం: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తారని, అన్ని వసతులు ఉన్నాయని పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు ఇంటింట ప్రచారం చేపట్టారు. ముప్పర్తిపాడు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు మాజీ సర్పంచ్, విద్యాదాత అల్లూరి బదరీనారాయణ, ఎస్ఎంసీ చైర్మన్ సత్తి నాగ వెంకటరెడ్డి, హెచ్ఎం మేకా లక్ష్మీకుమారి ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులతో కలిసి ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లలకు పాఠశాలలో ప్రవేశ పత్రాలను అందించారు. ప్రభుత్వపరంగా అందిస్తున్న విద్యా కానుకలు, మధ్యాహ్న భోజన పథకాలను వివరించారు. విద్యా సంవత్సరం ప్రారంభించిన వెంటనే తమ పిల్లలను పాఠశాలలో చేర్పించడానికి పలువురు తల్లిదండ్రులు ముందుకొచ్చినట్లు హెచ్ఎం లక్ష్మీకుమారి తెలిపారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	18	అరటి కాయ (1)	06-08
వంకాయలు (గులాబీ)	30	చిక్కుడు కాయలు	60
వంకాయలు (కాంతులు)	44	బీన్స్ చిక్కుడు కాయలు	88
వంకాయలు (తెలుపు)	44	చామదుంపలు	48
బెండకాయలు	38	ములక్కాదలు	10, 15
పచ్చిమిర్చి	28	కంద	76
కాకర కాయలు	34-40	బీట్‌రూట్	30
బీరకాయలు	30	కీరా దోస	36
బీరకాయలు (పందిరి)	44	ఫ్రెంచ్‌బీన్స్	70
క్యాబేజీ	16	అల్లం	60
క్యారెట్	30	కొత్తిమీర (కట్ట)	20
దొండకాయలు	40	పాలకూర	10
బంగాళదుంపలు	28	తోటకూర	10
ఉల్లిపాయలు	30	చుక్కకూర	12
గోరుచిక్కుడు	40	గోంగూర	07-10
దోసకాయలు	20-40	పుదీనా	05
అనబకాయ (1)	20	క్యాప్సికమ్	50
పొట్లకాయ(1)	20-25	చిలకదదుంప	40

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ (ఇంద్ర)	21.00	33
ఏలూరు -బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	37
ఏలూరు - బీహెచ్ఈఎల్ (స్టార్ లైనర్ నాన్ఏసీ స్లీపర్)	22.30	25
ఏలూరు - తిరుపతి (ఇంద్ర)	19.00	37

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	29
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.15	4822	33
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	26
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	31
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	29
ఏలూరు - బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	20.30	4800	32
ఏలూరు - బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	37
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	21
ఏలూరు - తిరుపతి	16.00	4830	34

ఆధార్ నవీకరణకు అవకాశం

- 28 వరకు ప్రత్యేక శిబిరాలు
- పదేళ్లకోసారి ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి

నిడమర్రు: సంక్షేమ పథకాల లబ్ధి పొందాలన్నా, విద్యా సంస్థల్లో చేరాలన్నా.. ఉద్యోగం చేయాలన్నా.. సెల్ ఫోన్‌కు సిమ్ తీసుకోవాలన్నా ఆధార్ తప్పని. తరచూ ఆధార్‌కు నవీకరణ, మార్పులకు సంబంధించి జనం మీ సేవ కేంద్రాలు, ఆధార్ కేంద్రాలు ఉన్న సచివాలయాల చుట్టూ తిరుగుతుంటారు. కాగా ఇవి అందరికీ అందుబాటులో లేకపోవడంతో దూరంగా ఉన్న వారికి సేవలు పొందడం భారంగా మారడంతో పిల్లలకు కొత్త ఆధార్ తీసుకోవడంలో, ఆధార్ అప్‌డేట్, మార్పుల విషయంలో అశ్రద్ధ చూతాం. ఈ నేపథ్యంలో కలెక్టర్‌ల ఆదేశాల మేరకు మొబైల్ ఆధార్ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 19 నుంచి 28వ తేదీ వరకు గ్రామ సచివాలయాల్లో ఈ శిబిరాలు కొనసాగుతున్నాయి.

శిబిరాలు ఇలా..

ఈనెల 21, 22వ తేదీల్లో భీమడోలు మండలం భీమడోలు, పొలసనిపల్లి, గుండుగొలను సచివాలయం -1 పరిధిలో చెట్టున్నపాడు, కురెళ్లగుడెం, పూళ్ల-1 సచివాలయాలు, గణపవరం మండలం గణపవరం -2, అర్ధవరం, పిప్పర సచివాలయాల వద్ద ఆధార్ శిబిరాలు నిర్వహిస్తారు. 21న నిడమర్రు మండలం దేవరగోపవరం, పెదనింద్రకొలను-1, -2 సచివాలయాలు, 22న మందలపర్రు సచివాలయం వద్ద మొబైల్ శిబిరాలు ఏర్పాటు చేస్తారు. 25న గణపవరం-3, వల్లూరు, సీహెచ్ అగ్రహారం, 26న గణపవరం-4, ఎ.గోపవరం, కాశిపాడు, 27, 28 తేదీల్లో సరిపల్లి, కొత్తపల్లి, ఎస్ కొండేపాడు సచివాలయాల వద్ద ఆధార్ శిబిరాలు నిర్వహిస్తారు.



భీమడోలు సచివాలయంలో ఆధార్ శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ సీహెచ్ పద్మావతి దేవి

ఆధార్ సంఖ్యే ప్రామాణికం

ప్రస్తుతం అన్ని సందర్భాల్లో ఆధార్ ప్రామాణికంగా మారింది. బ్యాంకు ఖాతాలు తెరవడానికి, విద్య, వైద్య, చిరునామా, వయసు ఇలా అన్నింటికీ ఆధార్ సంఖ్యనే పరిగణలోకి తీసుకుంటున్నారు. ఆధార్ తీయించుకున్న చిన్న పిల్లలకు ఐదేళ్ల తర్వాత ఇతరులకు పదేళ్ల తర్వాత ఆధార్ నవీకరణ (అప్‌డేట్)ను కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఇందులో భాగంగా వేలిముద్రలు, కంటిపాప (ఐరిస్) నమోదు చేస్తారు. వీటితోపాటు ఇతర సేవలు ఈ మొబైల్ శిబిరాల్లో అందుబాటులో ఉంచారు. ఆధార్ అప్‌డేట్‌కు రూ100, మిగిలిన సేవలకు రూ.50 సర్వీస్ చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. మార్పులు చేసిన కొత్త కార్డులు నమోదు చేసిన చిరునామాకు పోస్టులో పంపిస్తారు.

శిబిరాల్లో సేవలు ఇలా...

- ఆధార్ నవీకరణతోపాటు కొత్తగా ఆధార్ నమోదు, ఆధార్ కార్డు డౌన్‌లోడ్ సేవలు
- ఆధార్‌కు మొబైల్ నెంబర్, ఈ మెయిల్ ఐడీ లింక్ చేయడం
- బయోమెట్రిక్ (ఫొటో, ఐరీష్, ఫింగర్ ప్రింట్) నవీకరణ
- పేరు, జన్మదిన తేదీ, చిరునామా, జెండర్ మార్పులు, తల్లిదండ్రుల పేరుల్లో తప్పులు సరిచేయడం (సంబంధిత ప్రూఫ్స్ తప్పనిసరి)
- ఆధార్ డాక్యుమెంట్ అప్‌డేట్ సేవలు

విద్యా సంస్థల్లోనూ శిబిరాలు



ఆధార్ నమోదుపై సచివాలయాల్లో శిక్షణ పొందిన డిజిటల్ సహాయకుల ద్వారా ఈనెల 28వ తేదీ వరకు ఈ మొబైల్ శిబిరాలను నిర్వహిస్తున్నాం. ఆపరేటర్లకు సచివాలయ సిబ్బందిని సహాకులుగా కేటాయించాం. ఆధార్ నవీకరణ విద్యార్థులకు ఎక్కువ అవసరం. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో శిబిరాల నిర్వహిస్తున్నాం. ఈ మేరకు ముందస్తు సమాచారం అందిస్తున్నాం.

– ఆర్ బేబీ శ్రీలక్ష్మి, ఎంపీడీఓ, గణపవరం